# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 480 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.04.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి











## ఉత్తరాంధ్రలో వరదలు, వర్షాలపై పవన్ కల్యాణ్ సమీక్ష



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

ఉత్తరాంధ్ర వరద ప్రభావిత ప్రాంతాల్లో.. అధికారులు సమన్వయంతో పనిచేయాలి–పవన్ కల్యాణ్ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా సక్రమంగా చేయాలి అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం

## తిరుమలలో బాగ్ సవారీ వేడుక




**తిరుమల, నివాస్ న్యూస్ 3 అక్టోబర్**

శుక్రవారం సాయంత్రం తిరుమలలో ప్రత్యేకమైన పండుగ, బాగ్ సవారీని ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరుపుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల తర్వాత రోజు ఈ పండుగను జరుపుకుంటారు, ఇక్కడ ఊరేగింపు దేవతలను అనంతాళ్వార్ ఉద్యానవనాలకు తీసుకువెళతారు. పురాణాల ప్రకారం, శ్రీ వెంకటేశ్వరుడు మరియు ఆయన భార్య ఇద్దరూ అనంతాళ్వార్ భక్తిని పరీక్షించే లక్ష్యంతో, మారువేషంలో ఆయన పెంచిన పూల తోటను నాశనం చేస్తారు. అనంతాళ్వార్ దేవిని అశ్వత్థ చెట్టుకు కట్టేస్తుండగా, శ్రీ వెంకటేశ్వరుడు తప్పించుకుని, అపసవ్య దిశలో పరిగెత్తి, గర్భగుడిలో అదృశ్యమవుతాడు. అనంతాళ్వార్ తన తప్పును గ్రహించి, చెట్టుకు కట్టబడిన దేవతను విప్పి, ఆమెను పూల బుట్టలో మోసుకెళ్ళి శ్రీవారితో తిరిగి కలిపాడు. ఆయన భక్తికి ముగ్ధుడైన శ్రీవారు, ప్రతి సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల తర్వాత అనంతాళ్వార్ ఉద్యానవనాలను సందర్శించే వరం తన భక్తుడికి ఇస్తాడు.

శుక్రవారం సాయంత్రం కూడా ఇదే సంఘటన పునరావృతం అయింది, ఇది భక్తులకు దృశ్య విందును అందించింది. ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు అందరూ హాజరయ్యారు.

## ఫుల్ కిక్కే కిక్కు.. రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ ఒకటో తేదీన రూ.86 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. అయితే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది..

## గుండ్ల సింగారంలో కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, ఆధ్వర్యంలో గ్రామ దేవత బొడ్రాయి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది





**హనుమకొండ జిల్లా అక్టోబర్ 3 న్యూస్**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో ఈరోజు దసరా పండుగ సందర్భంగా గ్రామ దేవత బొడ్రాయి వద్ద ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రామ ప్రజలందరూ పూజా కార్యక్రమంలో పాల్గొని పూజను విజయవంతం చేసిన గ్రామ పెద్ద మనుషులు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, పోరిక ఈశ్వర్ సింగ్, గుగులోతు శ్రీను నాయక్ ,భూక్య హరి సింగ్ ,తారాచంద్, బానోత్ ఈశ్వర్ ,బిక్షపతి, సైదులు, బానోత్ హరిలాల్, పోరిక రవినాథ్, భూక్య మురళి నాయక్, మంజీ నాయక్, ప్రతాప్, కిషన్ , లాలూ నాయక్, కిషన్ నాయక్, శ్రీనివాస్, వెంకన్న నాయక్, శంకర్, ప్రమోద్ నాయక్, సురేష్, నగేష్ ,మోహన్ నాయక్, రామ్ చందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, లోకేష్, అరుణ్, శీను నాయక్, సుమన్ , కళ్యాణ్, రవి, రాజు, దేవు , సత్తయ్య , జగ్మాల్, భీమ్ సింగ్, రామ్ సింగ్, మొదలైన వారు పాల్గొని గ్రామ దేవత బొడ్రాయి పూజా కార్యక్రమం మహిళలు, యూత్, గ్రామ పెద్దమనుషులు, మరియు సదానందం, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ పూజ నిర్వహించిన కార్యక్రమం లో గుగులోతు శీను నాయక్ సొరకాయ కొయ్యగా లావుడియా రవి నాయక్ యాటపోతు గ్రామ ప్రజలం ఆధ్వర్యంలో ఒకటే దెబ్బకు తలకాయ కోయడం ఆనవాయితి భారీ ఎత్తున గ్రామ ప్రజల ఆధ్వర్యంలో విజయవంతంగా పూజ నిర్వహించడం జరిగింది సహకరించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా రవి నాయక్

## ప్రైవేట్ విద్యా వ్యవస్థ - ప్రభుత్వ విద్యా ఉనికికి సవాలు



**పరిచయం**

విద్య అనేది ప్రతి మానవుని ప్రాథమిక హక్కు. సమాజ అభివృద్ధి, ప్రజాస్వామ్య బలపరచడంలో విద్యకు కీలక పాత్ర ఉంది. భారతదేశంలో రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ ఉచిత, సమాన విద్య అందించాలనే దిశగా ప్రభుత్వానికి బాధ్యత కల్పించింది. కానీ గత కొన్ని దశాబ్దాలుగా ప్రైవేట్ విద్యా వ్యవస్థ వేగంగా పెరుగుతూ, ప్రభుత్వ విద్యా ఉనికిని బలహీనపరుస్తోంది.

ప్రభుత్వ విద్యా ఎందుకు బలహీనమవుతోంది?

1. నాణ్యత లోపం – ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కొరత, బోధన ప్రమాణాలు తగ్గిపోవడం వల్ల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు వెళుతున్నారు.
2. ఉపాధ్యాయుల లోపం – చాలా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమవుతోంది.
3. ప్రభుత్వ నిర్లక్ష్యం – పాలకులు ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పాఠశాలలకు తగిన నిధులు కేటాయించకపోవడం.
4. సామాజిక ప్రతిష్ట – ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎక్కువ గుర్తింపు, ఇంగ్లీష్ మీడియం విద్యకు డిమాండ్ పెరగడం.
5. అనధికార ప్రైవేటీకరణ – విద్యను వ్యాపారంగా మలచడం వల్ల ప్రభుత్వ విద్య వెనుకబడుతోంది.

ప్రైవేట్ విద్యా వ్యవస్థలో సమస్యలు

విద్యను వ్యాపారంగా మార్చి, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలు కష్టపడుతూ పిల్లలను చదివిస్తున్నారు.

నాణ్యత కంటే మార్కులు, ర్యాంకులు ప్రధానమవుతున్నాయి.

విద్యలో సమానత్వం, సమాన అవకాశాలు లేకుండా చేస్తున్నారు.

ప్రభుత్వ విద్యా ఉనికిని ఎలా కాపాడాలి?

1. నాణ్యత పెంపు – ప్రభుత్వ పాఠశాలల్లో బోధన ప్రమాణాలను మెరుగుపరచడం, నూతన సాంకేతికతను వినియోగించడం.
2. ఇంగ్లీష్ ం తెలుగు ద్విభాషా విద్య – ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, స్థానిక భాషా విద్య అందించడం.
3. సౌకర్యాల అభివృద్ధి – పాఠశాల భవనాలు, ల్యాబ్స్, లైబ్రరీలు, డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేయడం.
4. ఉపాధ్యాయుల శిక్షణ –కొత్త బోధన విధానాలతో ఉపాధ్యాయులను ప్రోత్సహించడం.
5. ప్రైవేట్ నియంత్రణ – ప్రైవేట్ పాఠశాలలపై ఫీజు నియంత్రణ చట్టాలు, నిబంధనలు అమలు చేయడం.
6. ప్రజా అవగాహన – విద్య ఒక హక్కు, వ్యాపారం కాదని ప్రజలకు చైతన్యం కల్పించడం.

ముగింపు

ప్రైవేట్ విద్యా వ్యవస్థ పెరుగుదల వలన సమాన విద్యా హక్కు దెబ్బతింటోంది. సమాజంలో ధనిక%–%పేద మధ్య అంతరం పెరుగుతోంది. ప్రభుత్వ విద్యను పునరుజ్జీవింపజేయడం ద్వారానే సమాజానికి నిజమైన సమానత్వం, న్యాయం లభిస్తుంది. ప్రజాస్వామ్య బలానికి బలమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థ అత్యవసరం.

**దామల్ల సత్యం**
**పూలే అంబేద్కర్ యువజన సంఘం**
**తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్**
**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

## ప్రమాద స్థాయిని మించిన వంశధార

**నివాస్ న్యూస్ ప్రతినిధి** బుధవారం అర్ధరాత్రి నుండి కురుస్తున్న వర్షంతో మహోగ్రరూపం దాల్చిన వంశధార ఉవ్వెత్తున ప్రవహించింది. అనేకచోట్ల కరకట్టలను ఒరుసుకుని పరుగులు పెట్టింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన స్థానిక ప్రజల్లో నెలకొంది. పల్లపు ప్రాంతాలు పెద్దఎత్తున జలమయమయ్యాయి. అయితే, శుక్రవారం సాయంత్రం 4 గంటల తరువాత వరద తీవ్రత కొంచెం తగ్గడంతో అధికారయంత్రాంగంఊపిరి పీల్చుకుంది.వంశధారవరద ధాటికి కొత్తూరు మండలం పెనుగోటివాడ జల దిగ్బంధంలో చిక్కుకుంది. మాతల వంతెనపై మూడు అడుగుల మేర వరద నీరు ప్రవహించింది. అదే మండలంలోని కుంటిభద్ర, వసప, నివగాం,మాతల, వి.ఎన్ పురం, కుద్దిగాం, పొన్నుటూరు, సోమరాజపురం, ఆకులతంపర, అంగూరు, పాతపాడు,మాకవరం తదితర గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. హిరమండలం మండలంలోని జిల్లేడుపేటను వరద నీరు చుట్టుముట్టడంతో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు బోట్ల సాయంతో గ్రామస్తులకు నిత్యావసర సరుకులను అందించారు. నాగావళి నదిలో శ్రీకాకుళంపాత వంతెన గరిష్టంగా 28 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. గరిష్టంగా 40 వేల క్యూసెక్కుల వరకు చేరే అవకాశం ఉందనిఅధికారులు హెచ్చరిస్తున్నారు. అటు మహేంద్రతనయ, బాహుదా నదులూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.బాహుదా నది వరద ప్రవాహంలో చిక్కుకున్న ఓయువకుడిని పోలీసులు రక్షించారు. పలాస మండలం బ్రాహ్మణతర్లా వరహాల గెడ్డ వంతెనపై నుంచిమూడడుగులఎత్తులోవరదనీరు ప్రవహించడంతో బ్రాహ్మణతర్లా, లక్ష్మీపురం, బంటుకొత్తూరు, నీలిభద్ర, కేశుపురం, పెద్దనారాయణపురం తదితర గ్రామాలకు రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి.

# దసరా పండుగ సందర్భంగా గొల్ల బుద్ధారం వాహన పూజ నిర్వహించిన యజమాని కల్పన గోపాల్ నాయక్, సంధ్యా సందీప్, సుజాత ఉదయ్ సింగ్



భూపాలపల్లి జిల్లా అక్టోబర్ 2 న్యూస్ పాల్గొన్న లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం గ్రామం లావుడియా తండలో దసరా పండుగ రోజు వాహన పూజ కార్యక్రమం లారీ, జెసిబి, కార్, ట్రాక్టర్, వరి కోత మిషన్, మొదలైన వాహన పూజ కార్యక్రమంలో పాల్గొన్న లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ , లావుడియా తారాబాయి, లావుడియా శారదా రాము నాయక్, చాంది బాయి దాసు నాయక్, లావుడియా సరోజనబాయి, లావుడియా విజయ రఘురాం, లావుడియా పల్లవి రాజు నాయక్, లావుడియా సునీత సునీల్ నాయక్, లావుడియా కల్పన గోపాల్ నాయక్, సంధ్యా సందీప్ ,కవిత జైపాల్, సుజాత ఉదయ్ సింగ్ ,సరిత జెల్ సింగ్ ,మమత సంతోష్, శ్రీవిద్య, జీవన శ్రీ ,సేవాగ్ ,రితిక, వర్షిని చౌహాన్, హర్షవర్ధన్, సిద్దు, రేవంత్, అనుదీప్, రిక్షిత్ ,అశ్విత, చేతన్, తేజస్వి ,అనుదీప్, వర్షిత్ , అజ్మీర విజిత్ రామ్ , సంత్ రామ్, బాబు రామ్ ,పాండు నాయక్ , వసంత్ రామ్, మొదలైన వారు పాల్గొని పూజా కార్యక్రమం విజయదశమి రోజు విజయవంతంగా చేయడం జరిగింది.

# చెడుపై మంచి గెలుపే విజయదశమి

## హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు బిజ్వార్ మహేష్ గౌడ్





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిచ్వార్ గ్రామం.చెడుపై మంచి గెలిచిన రోజునే విజయదశమి అంటారని హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు మహేష్ గౌడ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో గ్రామస్తులతో కలిసి శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు.అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాక్షసులను వెంటాడి సంహరించిన రోజులవి.అందుకే మనం దీన్ని దేవి నవరాత్రులుగా తొమ్మిది రోజులపాటు వేడుకలు జరుపుకుంటున్నామని పదో రోజున రాక్షసులపై విజయం సాధించినందుకు విజయదశమి పండుగ జరుపుకుంటున్నమన్నారు.పది తలల రవణాసురుడిపై రాముడు విజయం సాధించిన రోజు ఇదేనని అందుకే ఈరోజు 'దస్ హరా'అని కూడా అంటామన్నారు.తొమ్మిది రోజుల నవరాత్రి పూజతో పునీతుడై జీవుడు దశమి తిథి పూజతో విద్యా శక్తి అనుగ్రహాన్ని పొందుతాడని పురాణాలు పేర్కొంటున్నాయని అదే విజయదశమి పూజ అని తెలిపారు.విజయాలకు కారకమైన దశమి విజయదశమి అని, విజయుడు.అర్జునుడు విరాటరాజు కొలువులో ఉండి కౌరవ సేనలను ఓడించి అజ్ఞాతవాసాన్ని పూర్తి చేసిన రోజు కాబట్టి విజయదశమి కూడా అయిందన్నారు.ఏది ఏమైనా చెడుపై మంచి విజయం సాధించిన రోజు కనుక మనలోని దుర్గుణాలే రాక్షసులు,మనలోని దైవా%శీ%శే ఆ మహాశక్తి అని ఆ శక్తిని గుర్తించి ఆరాధించి తద్వారా మనలోని కామ,క్రోధ,మధ,మత్సర,మొహ, లోభ,స్వార్ధ,అన్యాయ, అవమానవత,అహంకార అనే పది దుర్గుణాలను తొలగించమని వేడుకోడమే దుర్గా నవరాత్రుల అంతరార్థమని తెలిపారు. అనంతరం ఒకరికొకరు జిమ్మీ పెట్టుకుని అలయ్,బలయ్ ఇచ్చుకున్నారు.ఈ పూజా కార్యక్రమంలో ఎన్.తిరుపతి,సి తిరుపతి,బాబేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పౌజ్‌లకు అంతర్ జిల్లా బదిలీల్లో అవకాశం

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : ఉపాధ్యాయుల అంతర్‌జిల్లా బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న స్పౌజ్‌లకు బదిలీ అవకాశం కల్పించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి గోపిమూర్తి కోరారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు శుక్రవారం లేఖ రాశారు. సర్‌ప్లస్, డెఫిషిట్ పేరుతో కొంతమంది స్పౌజ్‌లకు బదిలీల్లో అనుమతినివ్వలేదని తెలిపారు. ఐదేళ్ల తరువాత జరుగుతున్న ఈ బదిలీల్లో వారికి అవకాశం ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టవేయబడతాయని పేర్కొన్నారు. చాలా ఏళ్ల నుంచి కుటుంబానికి దూరంగా ఉంటున్నారని, మానవతా దృక్పథంతో అవకాశం ఇవ్వాలని కోరారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ యాజమాన్యాలకు లాంగ్వేజ్ పండిట్ నుంచి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగోన్నతులకు అవకాశమిచ్చారని తెలిపారు. పండిట్‌లకు ఇవ్వగా మిగిలిన స్కూల్ అసిస్టెంట్ పోస్టులను అర్హత గల ఎస్‌జిటిలకు ఉద్యోగోన్నతుల ద్వారా కల్పించాలని కోరారు. మున్సిపల్, కార్పొరేషన్‌లలో 100 శాతం లాంగ్వేజ్ స్కూల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతులు కల్పించాలని తెలిపారు. చాలా ఏళ్ల నుంచి ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న గిరిజన సంక్షేమశాఖ లాంగ్వేజ్ పండిట్ అప్‌గ్రేడేషన్ ఫైల్‌ను క్లియర్ చేయించి ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ ఫైల్ త్వరితగతిన ఆమోదించాలని ఆర్థికశాఖ జాయింట్ సెక్రటరీ ఎ గౌతమ్‌కు గోపిమూర్తి మరో లేఖ రాశారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం.గత రబీ సీజన్ వరి పంట యొక్క బోనస్ డబ్బుల గురించి చర్చలు జరిపిన కారణంగా మంత్రి.నుంచి పిలుపు వచ్చినందువల్ల ఈరోజు మంత్రి గని కలవడం జరిగింది అందుకు మంత్రి.రైతులందరినీ సాధారణంగా ఆహ్వానించి సమస్యలన్నింటినీ ఓపికగా వినడమే కాకుండా సమస్యలకు ప్రధాన కారణమేంటనేది కూడా వివరించడం జరిగింది.. అయితే ఈ వరి బోనస్ అనేది స్టేట్ పాలసీ అవ్వడం వల్ల ఈ విషయం గురించి క్యాబినెట్లో చర్చించి తదుపరి నిర్ణయం కి అనుగుణంగా ఎలాగైనా రైతుల ఖాతాలో డబ్బులు వేసే విధంగా ప్రయత్నం చేస్తానని మంత్రిగారు రైతులందరికీ మాట ఇవ్వడం జరిగింది.. అలాగే మొన్న కురిసిన అకాల వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మంత్రి వాటికి తగిన పరిష్కారం ఇప్పిస్తానని కూడా చెప్పడం జరిగింది..

# భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త..



భర్త చేతిలో భార్య దారుణ హత్యకు గురైన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భర్త చీకటి నరేష్ కు భార్య స్వప్న(35) కు తరచూ గొడవలు జరుగుతుండడంతో క్షణికావేశంలో భర్త నరేష్ గొడ్డలితో స్వప్న మెడ భాగన వేటు వేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు విక్రమ్ (14) పండు(10) లు ఉన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3

ప్రదానోత్సవం వివరాలు.

1. తేదీ: ఈ నెల 6
2. స్థలం: విజయవాడ
3. ముఖ్య అతిథి: సీఎం చంద్రబాబు
4. అవార్డులు: రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మున్సిపాలిటీలు మరియు పంచాయతీలకు ప్రదానం

ఎంపికైన మున్సిపాలిటీలు

1. మంగళగిరి-తాడేపల్లి
2. తాడిపత్రి
3. బొబ్బిలి
4. పలమనేరు
5. ఆత్మకూరు (నెల్లూరు)
6. కుప్పం ఎంపికైన పంచాయతీలు

1. చౌడువాడ (అనకాపల్లి)
2. ఆర్.ఎల్.పురం (ప్రకాశం)
3. లోల్ల (కోనసీమ)
4. చల్లపల్లి (కృష్ణా)
5. చెన్నూరు (కడప)
6. కనమకుల పల్లె (చిత్తూరు)

# అశోక (అంబేద్కర్)విజయదశమి శుభాకాంక్షలు సందర్భంగా - భారత రాజ్యాంగం ఆయుధపూజ

భారత దళిత బహుజనులకు భారత రాజ్యాంగమే ఆయుధం!

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ దళితులకు రక్షణ కల్పించిన ఆయుధమే-భారత రాజ్యాంగం!

నియోజకవర్గ - ప్రతిపక్ష - ప్రజాపక్ష నేత మెహర్ బాబా!

ముక్ ప్రజా గళం CEO మెహర్ బాబా




తిరువూరు న్యూస్:అక్టోబర్,3

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అశోక (అంబేద్కర్) విజయదశమి పురస్కరించుకొనిన తిరువూరు ముక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయము నందు జరిగిన వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి భారత రాష్ట్ర బహుజన ప్రజలకు అంబేద్కర్ ఇచ్చిన భారత రాజ్యాంగం అనే ఆయుధాన్ని అంబేద్కర్ చిత్రపటం వద్ద పెట్టి పూలతో పూజలు జరిపిన జై భీమ్ సేవా దళం(భారత్) అధ్యక్షురాలు కె.భ్రమరాంబ. ఈ సందర్భంగా ముక్ ప్రజా గళం న్యూస్ ఛానల్ చైర్మన్, నియోజకవర్గ ప్రతి పక్ష,ప్రజాపక్ష నేత మెహర్ బాబా మాట్లాడుతూ. అశోక (అంబేద్కర్) విజయదశమిని పురస్కరించుకొని ప్రపంచంలో ఆ కాలంలో మూతికి ముంత,ముడ్డికి తాటాకులు,కట్టి తరతరాలుగా అణిచి వేయబడ్డ పేద వర్గాలకు సతి సితి(మంటలు)గమ్యం నుండి ఆనాటి మనో ధర్మ శాస్త్రాన్ని మంటలో కాల్చి ప్రపంచంలో ఉన్న దళిత బహుజను ప్రజలకు, పౌరులకు,రక్షణ,స్వేచ్ఛ జీవితాలకు డాక్టర్"బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఆయుధమే భారత రాజ్యాంగం అని ఆ భారత రాజ్యాంగానికి అశోక(అంబేద్కర్) విజయదశమి సందర్భంగా భారత రాజ్యాంగ ఆయుధ పూజ నిర్వహించామని

ప్రజాపక్షనేత మెహర్ బాబా తెలిపారు. భారత రాజ్యాంగం,ఆయుధ పూజ పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దళిత,బహుజన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జై భీమ్ సేవా దళం (భారత్) అధ్యక్షురాలు,కే.భ్రమరాంబ తిరువూరు నియోజవర్గ,ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత మెహర్ బాబా వాసం.

# ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం గా ఉండాలి

బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్టంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారు

వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు

లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయింది

కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశాం

ప్రజలు కాంగ్రెస్? అభ్యర్థులను ఆశీర్వదించాలి

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

ములుగు నివాస్ న్యూస్

అక్టోబర్ 3 శుక్రవారంరోజు ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ లో స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రా మాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతు న్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్య త నాయకులు, కార్యకర్తలదేనన్నారు బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారని, వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే తపనతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని చెప్పారు.



ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని అని ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి వంటి హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. రుణమాఫీని పదేండ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళ వలసిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇచ్చి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్చకులకు జమ్మి మొక్కలు అందజేసిన ప్రకృతి ప్రేమికులు

నివాస్ న్యూస్ కొత్తగూడెం

శ్రీ దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద అర్చకులకు ప్రకృతి ప్రేమికులు జమ్మి మొక్కలను అందజేశారు.విజయదశమి పర్వదినం సందర్భంగా జమ్మి మొక్కను పూజించే సంప్రదాయం కొనసాగుతుండగా, ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ప్రకృతి దీక్ష వ్యవస్థాపకులు కేవన్ రాజశేఖర్ (మొక్కల రాజశేఖర్) ఆధ్వర్యంలో ప్రకృతి హరిత దీక్ష సభ్యులు నైనిక రజువా, పరూల్, అఫాన్ జైది తదితరులు పాల్గొన్నారు. అర్చకులకు జమ్మి మొక్కలను అందజేసి, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జమ్మి మొక్కకు ప్రత్యేకత ఉందని, ఇది విజయదశమి



పర్వదినంలో పూజించదగిన పవిత్ర వృక్షం అని చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి తప్పనిసరిగా మొక్కలు నాటాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల అర్చకులు ఆనందం వ్యక్తం చేసి, ఆశీర్వాదాలు అందజేశారు.

# విజయవాడ- స్వదేశీ ఖాదీ సంత కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

దసరా రోజు సంకల్పించిన పని విజయవంతం అవుతుంది. స్వదేశీ పేరిట ఖాదీ సంత కార్యక్రమం కూడా విజయవంతం అవుతుంది.

గాంధీజీ అంటేనే గుర్తు వచ్చేది ఖాదీ. ఆయన నూలు వడికిన రాట్నమే స్వాతంత్ర్యపోరాటానికి స్ఫూర్తిని ఇచ్చింది.

ఆ మహనీయుడు సత్యం, అహింస, స్వదేశీ, గ్రామ స్వరాజ్యం అన్న నినాదం ఇచ్చారు.

జైజవాన్, జైకిసాన్ అని లాల్ బహదూర్ శాస్త్రి నినాదం ఇచ్చి స్ఫూర్తిని నింపారు.

ఖాదీ సంత భారతీయ ఉత్పత్తులకు గ్లోబల్ సంతగా తయారవుతుందని ఆశిస్తున్నాను.

ఆ దిశగానే భారత్ ముందడుగులు వేస్తోంది.

స్వదేశీ ఉత్పత్తుల కోసం విదేశీ వస్త్రాలను తగులబెట్టమని పిలుపునిచ్చారు గాంధీజీ ఆ పిలుపే స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరైంది.

ఏ దేశానికి లేని సంస్కృతీ సంప్రదాయం భారత్ కు ఉంది. ఆ మూలాలు ఎప్పుడూ మర్చి పోకూడదు.

స్వాతంత్ర్యానికి పూర్వం 60 శాతం ఎగుమతులు భారత్ నుంచి జరిగేవి. ఆ తర్వాత పరిస్థితులు మారి విదేశీ వస్తువులు మనం వాడే స్థితికి చేరుకున్నాం.

ఈ పరిస్థితిని మార్చడానికి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. ఆ తర్వాత అప్పటి ప్రధాని వాజ్ పేయి జవసత్వాలు ఇచ్చారు.

విదేశీ వస్తువులు, విదేశీ టెక్నాలజీనే వాడుతూ వచ్చాం. ఇప్పుడు ప్రధాని మోదీ టెక్నాలజీ రంగంలోనూ స్వదేశీ గురించి పిలుపునిచ్చారు.

అందుకే బీఎస్ఎన్ఎల్ ఇటీవలే స్వదేశీ 4 స్టాక్ ను దేశప్రజలకు అందుబాటులోకి తెచ్చింది.

కోవిడ్ సమయంలో భారత్ ఉత్పత్తి చేసిన వ్యాక్సిన్లే వివిధ దేశాల ప్రజల ప్రాణాలు కాపాడాయి.

ప్రధాని మోదీ మూలాలను వదిలిపెట్టకుండా భవిష్యత్తును కూడా దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటున్నారు.

గతంలో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి నుంచి భారత్ ఇప్పుడు పటిష్టమైన స్థానానికి ఎదిగింది.

2038కి ఆర్థికంగా రెండో స్థానానికి భారత్ చేరుతుంది. 2047 నాటికి అగ్రస్థానంలోకి వస్తాం.

ఇదే భారత మాతకు నిజమైన నివాళి అవుతుంది.

గతంలో శాటిలైట్ లను ఇతర దేశాల నుంచి ప్రయోగించే పరిస్థితి నుంచి ప్రైవేటు వారు కూడా ఉపగ్రహాలను తయారు చేసి లాంచ్ చేసే పరిస్థితికి వచ్చేశాం.

విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ ఇలా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఖాదీ సంత కార్యక్రమం నిర్వహిస్తున్నారు.




స్వదేశీ వస్తువుల తయారీతో పాటు వాటి వినియోగమూ దేశంలో పెద్ద ఎత్తున పెరగాలి.

కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొబ్బరి ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు ఇలా వేర్వేరు నాణ్యమైన ఉత్పత్తులు తయారు అవుతున్నాయి.

మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవటంలో ప్రతీ పౌరుడూ ముందుకు రావాలి.

ప్రపంచాన్ని యాచించే పరిస్థితి కాదు శాసించే పరిస్థితి వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం.

బీ ఇండియన్ బై ఇండియన్ అన్న నినాదం దేశమంతా రావాలి.

భారత్ లో ఉండే జనాభా మనకు అతిపెద్ద ఆస్తి, సంపద, అతిపెద్ద మార్కెట్.

మన ఉత్పత్తులు మనమే వినియోగించుకుంటే డిమాండ్ పెరిగి ఆర్థిక లావాదేవీలు పెరుగుతాయి.

ఏటికొప్పాక, కొండపల్లి తదితర కళల్ని, చేనేత పరిశ్రమను ప్రభుత్వం ఆదుకుంటుంది.

ఆంధ్రప్రదేశ్ నుంచి మన స్వదేశీ ఉత్పత్తి అరకు కాఫీని ప్రమోట్ చేశాం.

ఇప్పుడు అంతర్జాతీయంగా మంచి బ్రాండ్ గా అరకు కాఫీ మారుతోంది.

ఒక చిన్న ప్రభుత్వ విధానంతో ప్రపంచ వ్యాప్తంగా ఐటీ నిపుణుల్ని తయారు చేయగలిగాం

ఇప్పుడు ఏపీలో వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానం తీసుకువచ్చాం

దేశంలో నిర్ణయాలు వేగంగా జరుగుతున్నాయి. ఆ కోవలోవే జీఎస్టీ 2.0 సంస్కరణలు వచ్చాయి.

ఈ సంస్కరణల కారణంగా దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ఎక్కడా ప్రభుత్వ ఆదాయం తగ్గలేదు

కేవలం ధనికుల కోసమే సంస్కరణలు కాదు, ప్రజలందరికీ సమానంగా ఆ ఫలాలు అందటం కోసమే సంస్కరణలు.

విజయదశమి రోజున సంకల్పం చేసుకుంటే దాన్ని సాధించుకునే అవకాశాలు వాటంతటవే వస్తాయి.

# సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ముగిసిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ భేటీ.




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్, 3**

ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్‌కు కేబినెట్ ఆమోదం. జలవనరులశాఖ పనులకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు ఇచ్చే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. కారవాన్ పర్యాటకానికి ఆమోదం తెలిపిన మంత్రివర్గం. అమృత్ 2.0 పథకం పనులకు మంత్రివర్గం ఆమోదం. అమరావతిలో పనుల కోసం ఎస్‌పీవీ ఏర్పాటుకు ఆమోదం. పలు సంస్థలకు భూకేటాయింపులు చేసేందుకు కేబినెట్ ఆమోదం.'కుష్టు వ్యాధి' పదం తొలగించే చట్ట సవరణ ప్రతిపాదనకు ఆమోదం. విద్యుత్ శాఖకు సంబంధించి పలు పనులకు ఆమోదం తెలిపిన కేబినెట్. కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం.

# టీవీకే పార్టీ తీరు పట్ల అసహనం వ్యక్తం చేసిన మద్రాస్ హైకోర్టు






**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

తొక్కిసలాట ఘటనపై సిట్ విచారణకు ఆదేశాలు తమిళనాడు - కరూర్ ప్రాంతంలో సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట వల్ల ప్రాణాలు కోల్పోయిన 41 మంది ప్రజలు ఈ కేసు విచారిస్తూ, దుర్ఘటనపై ఐజీ నేతృత్వంలో సిట్ విచారణకు ఆదేశించిన మద్రాస్ హైకోర్టు కరూర్ ఘటనలో ఏం జరిగిందో ప్రపంచమంతా చూశారని, తొక్కసిలాట జరిగిన వెంటనే టీవీకే నాయకులంతా పారిపోయారని హైకోర్టు న్యాయమూర్తి మండిపాటు విజయ్ వాహనాన్ని ఎందుకు సీజ్ చేయలేదని పోలీసులను ప్రశ్నించిన కోర్టు ఇంత జరిగిన తరువాత కూడా కళ్ళు మూసుకుని ఉండలేమని ఆగ్రహం వ్యక్తం చేసిన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి..

# 2029 నాటికి అందరికీ ఇళ్లు సీఎం చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

మాట్లాడుతూ 2029 నాటికి రాష్ట్రంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి సొంత ఇల్లు కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకున్నదని స్పష్టం చేశారు. పట్టణాల్లో ప్రతి కుటుంబానికి 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల భూమిని కేటాయిస్తామని తెలిపారు. దీపావళికి ముందుగానే ఈ నెలలో 3 లక్షల ఇతర గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, మరో 6 ఇళ్లను వచ్చే ఏడాది జూన్ లోపల పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామని ఆయన చెప్పారు. గృహనిర్మాణంలో చారిత్రాత్మకమైన నిలుస్తుందని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో మైలురాయిగా సీఎం చంద్రబాబు ప్రభుత్వం పేదల సంక్షేమం, గృహనిర్మాణం మాత్రమే కాకుండా ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి రంగాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పేదలకు పింఛన్లతో పాటు గృహనిర్మాణం కల్పించడం వల్ల సామ్న సమానత్వం, జీవనోపాధి భద్రత కలుగుతుందని చెప్పారు. ఈ చర్యలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడి, ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు. ఈ విధానాలు రాష్ట్రం సమగ్రాభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందని సీఎం స్పష్టం చేశారు.

## ప్రమాద స్థాయిని మించిన వంశధార

**నివాస్ న్యూస్ ప్రతినిధి** బుధవారం అర్ధరాత్రి నుండి కురుస్తున్న వర్షంతో మహోగ్రరూపం దాల్చిన వంశధార ఉవ్వెత్తున ప్రవహించింది. అనేకచోట్ల కరకట్టలను ఒరుసుకుని పరుగులు పెట్టింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన స్థానిక ప్రజల్లో నెలకొంది. పల్లపు ప్రాంతాలు పెద్దఎత్తున జలమయమయ్యాయి. అయితే, శుక్రవారం సాయంత్రం 4 గంటల తరువాత వరద తీవ్రత కొంచెం తగ్గడంతో అధికారయంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. వంశధార వరద ధాటికి కొత్తూరు మండలం పెనుగోటివాడ జల దిగ్బంధంలో చిక్కుకుంది. మాతల వంతెనపై మూడు అడుగుల మేర వరద నీరు ప్రవహించింది. అదే మండలంలోని కుంటిభద్ర, వసప, నివగాం, మాతల, వి.ఎన్ పురం, కుద్దిగాం, పొన్నుటూరు, సోమరాజపురం, ఆకులతంపర, అంగూరు, పాతపాడు, మాకవరం తదితర గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. హిరమండలం మండలంలోని జిల్లేడుపేటను వరద నీరు చుట్టుముట్టడంతో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు బోట్ల సాయంతో గ్రామస్తులకు నిత్యావసర సరుకులను అందించారు. నాగావళి నదిలో శ్రీకాకుళం పాత వంతెన గరిష్ఠంగా 28 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. గరిష్ఠంగా 40 వేల క్యూసెక్కుల వరకు చేరే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అటు మహేంద్రతనయ, బాహుదా నదులూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బాహుదా నది వరద ప్రవాహంలో చిక్కుకున్న ఓ యువకుడిని పోలీసులు రక్షించారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు హాజరైన మంత్రి సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

మన రాష్ట్ర మంత్రి సీతక్క కోడలు కుసుమాంజలి సూర్యా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది శుక్రవారంరోజు దసరా పండగ సందర్భంగా మా ఆహ్వానం మేరకు మా స్వగృహానికి సీతక్క మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు



పైడాకుల అశోక్ అన్నా జిల్లా పార్టీ నాయకులు పొల్గ బందు వర్గం తదితరులు పాల్గొన్నారు

# సామాన్య భక్తులకు పెద్దపీట

- భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి
- మాడ వీధుల్లోని గ్యాలరీలలో షెల్టర్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాల పరిశీలన
- టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్

**తిరుమల నివాస్ న్యూస్ అక్టోబర్3**

తిరుమల, 2025 అక్టోబరు 03: శ్రీవారి దర్శనార్థం విచ్చేసే సామాన్య భక్తులకు మరింత మెరుగ్గా శ్రీవారి దర్శనం, వసతి, అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గౌ.ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తనకు రెండవసారి శ్రీవారి సన్నిధిలో ఈవోగా అవకాశం ఇవ్వడం తన అదృష్టం అన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారి వాహన సేవలు దర్శించుకున్నారన్నారు. భక్తులకు టిటిడి అందించిన అన్న ప్రసాదాలు, రవాణా, పారిశుద్ధ్యం, భద్రత, శ్రీవారి సేవకుల సేవలు, తదితర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా గరుడసేవ నాడు ఉదయం ఎండ తీవ్రత, మధ్యాహ్నం మూడు సార్లు వర్షం పడిందన్నారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడగా, వారి విజ్ఞప్తి మేరకు నాలుగు మాడ వీధిలోని గ్యాలరీలలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా షెల్టర్లు ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

అనంతరం పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు......

1. శ్రీ శ్రీనివాస్ - కడప

ప్రశ్న : రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు నెలలో ఒక్కరోజు ప్రత్యేకంగా విడుదల చేయండి.

ఈవో : పరిశీలిస్తాం

2. శ్రీ శంకరయ్య గౌడ్ - హైదరాబాద్

ప్రశ్న : నవంబర్ 14 నుండి 16వ తేదీ వరకు పరకామణి సేవ బుక్ చేసుకున్నాం. కానీ 14వ తేదీ రిపోర్టు చేయాలని ఉంది.

ఈవో : సాఫ్ట్ వేర్ లో మార్పులు చేసాం, నవంబర్ 13వ తేదీ రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

3. శ్రీ మల్లేశ్వరరావు - పల్నాడు

ప్రశ్న : ప్రభుత్వ ఉద్యోగులకు వారి వారి లెటర్ తో సంవత్సరంలో ఒకసారి శ్రీవారి దర్శనం కల్పించండి.

ఈవో : ఇప్పటికే రూ.300/- ఎస్ఈడి టికెట్లు ఆన్ లైన్ లో, తిరుపతిలో కరెంటు బుకింగ్ ఎస్ఎస్ డి టికెట్లు జారీ చేస్తున్నాం. శ్రీవారి దర్శనానికి వీటిని పొందవచ్చు.

4 శ్రీ శ్రీనివాస్ - మెట్టపల్లి

ప్రశ్న: లడ్డు ప్రసాద సేవ తిరిగి ప్రవేశపెట్టండి.

ఈవో: కొన్ని కారణాల వల్ల లడ్డు ప్రసాద సేవ ఆపివేశం.

5. శ్రీ వీరబాబు - కాకినాడ

ప్రశ్న: అలిపిరి శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో నడిచి వచ్చే భక్తులకు నిరంతరాయంగా దర్శనం టోకెన్లు మంజూరు చేయండి.

ఈవో: ప్రతిరోజు 16 నుండి 24 వేల వరకు ఎస్ ఎస్ డి టోకెన్లు జారీ చేస్తున్నాం.


6. శ్రీ నాగేశ్వరరావు - తిరుపూర్

ప్రశ్న : వెండి వాకిలి నుండి బంగారు వాకిలి వరకు భక్తులను మధ్య తోపులాట ఎక్కువగా ఉంది. అక్కడ విధుల్లో ఉన్నవారు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు.

ఈవో : వెండి వాకిలి నుండి బంగారు వాకిలి వరకు భక్తులతో ఏ విధంగా ప్రవర్తించాలి అనే దానిపై శ్రీవారి సేవకులు, సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. శ్రీవారి దర్శనానికి 20 గంటలకు పైగా భక్తులు వేచి ఉంటారు. కావున ఒక్క నిమిషం పాటైనా స్వామి వారిని చూడాలనుకుంటారు. క్యూలైన్లు సాఫీగా ఉండేలా చర్యలు చేపడతాం.

6. శ్రీ నాగేశ్వరరావు - తిరుపూర్

ప్రశ్న :రూ. 300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు కంపార్ట్మెంట్లలో వేచి ఉన్నప్పుడు వేడిగా ఉన్న



అన్నప్రసాదాలు ఇచ్చిన వెంటనే గేట్లు తెరవడం వలన అన్నప్రసాదాలు వృధా అవుతున్నాయి. అదేవిధంగా తిరుమల సంప్రదాయానికి విరుద్ధంగా మహిళలు పూలు పెట్టుకు వస్తున్నారు, అవగాహన కల్పించండి.

ఈవో : అన్నప్రసాదాలు వృధా కాకుండా చర్యలు తీసుకుంటాం. తిరుమల క్షేత్ర సాంప్రదాయం పాటించాలని భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

8. కృష్ణ చైతన్య - ఖమ్మం

ప్రశ్న : లక్కీ డిప్ ద్వారా శ్రీవారి సేవలు పొందాం. తిరుమలలో వసతిని ఆన్లైన్ లో బుక్ చేసుకున్నాం. గదులు పొందేందుకు నిర్ణీత సమయం కంటే రెండు గంటలు అధిక సమయం ఇవ్వండి.

ఈవో : పరిశీలిస్తాం.

9. గీతా కుమారి - పశ్చిమగోదావరి

ప్రశ్న : సెప్టెంబర్ 16 నుండి 30వ తేదీ వరకు సీనియర్ శ్రీవారి సేవకులుగా సేవలు అందించాం. హరినామ సంకీర్తన వద్ద అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పోలీస్ వారి కుటుంబ సభ్యులను అనుమతించారు, మాకు గేట్ తీయలేదు.

ఈవో : 3500 మంది శ్రీవారి సేవకులు బ్రహ్మోత్సవాలలో అత్యద్భుతంగా భక్తులకు సేవలు అందించారు. ప్రత్యేకంగా గరుడసేవనాడు అందించిన సేవలకు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది వల్ల ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

10. శ్రీ హరికృష్ణ - ఖమ్మం మాధురి - హైదరాబాద్

ప్రశ్న : అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్లైన్లో ప్రతినెలా ఇవ్వాలి. ఒకసారి పొందితే ఆరు నెలల వరకు పొందేందుకు అవకాశం లేదు, కావున ప్రతినెల అవకాశం కల్పించండి.

ఈవో : చాలామంది భక్తులు అంగప్రదక్షిణ టికెట్ల జారీపై తనను సంప్రదించారని, టిటిడి బోర్డు మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

11 అలేఖ్య హైదరాబాద్

ప్రశ్న : వయోవృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రతి నెల టోకెన్లు జారీచేయండి. మూడు నెలలకు ముందు బుక్ చేసుకుంటే వారు అనారోగ్య కారణాల వలన రాలేకపోతున్నారు.

ఈవో : ఎక్కువ మంది భక్తులకు మేలు చేయాలనేదే ముఖ్య ఉద్దేశం. మీరు చెప్పిన అంశాన్ని పరిశీలిస్తాం.

12 అరుంధతి - హైదరాబాద్ సుబ్బలక్ష్మి - హైదరాబాద్

ప్రశ్న : వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇదివరకు తిరుమలలో ప్రతిరోజు కేటాయించే విధంగా దర్శన టోకెన్లు కేటాయించండి. ఆన్లైన్లో మూడు నెలలకు ముందు కాకుండా 15 రోజులకు ముందు విడుదల చేయండి.

ఈవో: పరిశీలిస్తాం.

13. హరి ప్రసాద్ తిరుపతి , ప్రశ్న : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కొందరు దళారులు టిటిడి ఉద్యోగులు దర్శనం ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్నారు దర్శనం ఇప్పించకపోగా, తిరిగి డబ్బులు ఇవ్వలేదు.

ఈవో : ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా టిటిడి ఉద్యోగులు, దళారులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ శ్రీ కే.వి. మురళీకృష్ణ, సిఈ శ్రీ సత్యనారాయణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారి చే జారీ చేయబడింది.

# పసివాళ్లకు యుద్ధం గండం

గాజా : "గత 24 నెలలుగా ఇజ్రాయిల్ దమనకాండలో చిక్కుకున్న 2.2 మిలియన్లకు పైగా పాలస్తీనియన్ల పరిస్థితి అగమ్యగోచరంలా మారింది. ఏ పాపం చేయని పసివాళ్ల ప్రాణాలు యుద్ధం గండంలా మారిపోయింది. ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంతో%% చిన్నారుల బతుకులకే కాదు. భావితరాలకు ముప్పుగా మారిందని సెంట్రల్ గాజాలోని నుసెయిరాట్‌లోని డాక్టర్ ఖామిస్ ఎలెస్సీ పేర్కొన్నారు. వారిని ప్రాణాలను కాపాడటానికి సత్వరమే చర్య తీసుకోవడానికి ప్రపంచ నాయకులంతా ముందుకు రావాల్సిన అవసరమున్నదని ఆమె ఆందోళనవ్యక్తం చేశారు.

"వారు పాలస్తీనియన్లు తప్ప ఈ యుద్ధంతో వారికి సంబంధం లేదు. వారు ఆకలితో చనిపోతున్నారు. ఇప్పుడు వారికి వైద్యం, గౌరవప్రదమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ నిరాకరించబడుతోంది." అని ఆవేదన వ్యక్తం చేశారు.అక్టోబర్ 2023 నుంచి ఇజ్రాయిల్ దాడుల్లో గాయపడిన 170,000 మంది కాకుండా, 3,50,000 మంది దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారు.

# ఢిల్లీకి తాలిబన్ మంత్రి పాక్‌కు చెక్ పెడుతున్న భారత్!

**ఈ నెల 9న భారత్‌కు రానున్న ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ**
**2021లో తాలిబన్లు అధికారంలోకి వచ్చాక ఇదే తొలి ఉన్నతస్థాయి పర్యటన**
**పాకిస్థాన్‌కు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్న విశ్లేషకులు**
**ఉగ్రవాదంపై భారత్‌కు అండగా నిలిచిన తాలిబన్ ప్రభుత్వం**
**మానవతా సాయంతో ఆఫ్ఘన్‌కు అండగా నిలుస్తున్న భారత్**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్3

దక్షిణాసియా రాజకీయ సమీకరణాలను మార్చేసే కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌ను పాలిస్తున్న తాలిబన్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ ఈ నెల 9న భారత పర్యటనకు రానున్నారు. 2021 ఆగస్టులో తాలిబన్లు అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత ఆఫ్ఘన్ నుంచి ఓ ఉన్నతస్థాయి నేత భారత్‌కు రావడం ఇదే ప్రప్రథమం. ఈ పర్యటన భారత్–తాలిబన్ల మధ్య కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని, అదే సమయంలో పాకిస్థాన్‌కు దౌత్యపరంగా గట్టి ఎదురుదెబ్బ అని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ముత్తాఖీ పర్యటనకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సైతం ఆమోదం తెలిపింది. ఆయనపై ఉన్న అంతర్జాతీయ ప్రయాణ ఆంక్షల నుంచి తాత్కాలికంగా మినహాయింపునిచ్చింది. దీంతో ఆయన ఈ నెల 9 నుంచి 16 వరకు ఢిల్లీలో పర్యటించనున్నారు. 10న ఇరు దేశాల మధ్య కీలక ద్వైపాక్షిక సమావేశం జరగనుంది. ఈ పర్యటన కోసం గత జనవరి నుంచే భారత అధికారులు తెర వెనుక చర్చలు జరుపుతున్నారు. భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ, సీనియర్ అధికారి జేపీ సింగ్ వంటి వారు దుబాయ్ వంటి వేదికల్లో ముత్తాఖీతో పలుమార్లు సమావేశమయ్యారు.

పాకిస్థాన్‌పై భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్'కు తాలిబన్లు మద్దతు పలకడం ఇరు దేశాల మధ్య సంబంధాల్లో కీలక మలుపుగా చెప్పవచ్చు. ఆ తర్వాత మే 15న భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ముత్తాఖీతో ఫోన్‌లో మాట్లాడారు. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ అభినందించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్, ఆఫ్ఘనిస్థాన్ ఒకే మాటపై ఉన్నాయని ఈ ఘటన స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే భారత్ ఆఫ్ఘన్‌కు మానవతా సాయాన్ని మరింత పెంచింది.

ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం సమయంలో స్పందించిన దేశాల్లో భారత్ ఒకటి. సుమారు 1000 టెంట్లు, 15 టన్నుల ఆహార సామాగ్రితో పాటు




21 టన్నుల మందులు, జనరేటర్లు వంటి అత్యవసర వస్తువులను పంపింది. తాలిబన్లు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భారత్ సుమారు 50,000 టన్నుల గోధుమలు, 330 టన్నులకు పైగా మందులు, వ్యాక్సిన్లు అందించి ఆ దేశ ప్రజలకు అండగా నిలుస్తోంది.

కొంతకాలంగా పాకిస్థాన్ తమ దేశంలోని 80,000 మందికి పైగా ఆఫ్ఘన్ శరణార్థులను వెనక్కి పంపేయడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ అవకాశాన్ని భారత్ ఉపయోగించుకుంది. ఆఫ్ఘన్‌తో నేరుగా సంబంధాలు పెట్టుకోవడం ద్వారా ఆ దేశంలో చైనా, పాకిస్థాన్‌ల ప్రభావాన్ని తగ్గించి, తన ప్రయోజనాలను కాపాడుకోవాలని భారత్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ముత్తాఖీ పర్యటన ఈ దిశగా వేస్తున్న అతిపెద్ద ముందడుగు అని చెప్పవచ్చు.

# కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్ట్, కృష్ణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన: జిల్లా ఎస్పీ వినీత్ ఐపీఎస్.

నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ ఐపీఎస్ కృష్ణ బోర్డర్ చెక్పోస్ట్ ను అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డర్ చెక్పోస్ట్ ను పరిశీలించి ఇక్కడ జిల్లా పోలీసులతో 24.7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం కృష్ణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మ్యాప్ ను పరిశీలించి బోర్డర్లో ఉన్న గ్రామాలను జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, కేసుల రికార్డులు, జనరల్ డైరీ, తనిఖీ చేసి సిబంధికి ప్రతిరోజు రోల్ కాల్ తీసుకోవాలని, పక్కగా విధులు నిర్వర్తించాలని, సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకొని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణ సమయపాలన పాటించాలని అందరు ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. మండల




పరిధిలో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా సరిహద్దు వద్ద పెర్మనెంట్ చెక్పోస్ట్ ఏర్పాటు చేసి అక్రమ రవాణా, నిషేధిత పదార్థాలు, దొంగతనాలు, మానవ అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడం అత్యవసరమని, చెక్ పోస్ట్ వద్ద పోలీసు బలగాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు వంటి సదుపాయాలు ఉండేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధులు పకడ్బందీగా నిర్వర్తించాలని ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుండాలని ఎస్పీ సూచించారు.రక్షణలో ఎల్లప్పుడూ ముందుండాలని ఎస్పీ సూచించారు. డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతైన స్పందన కలిగి ఉండాలని బాధితులకు సహాయం అందించాలని తెలిపారు. పోలీసులు క్రమశిక్షణతో పని చేస్తేనే ప్రజలలో పోలీస్ శాఖ పై విశ్వాసం పెరుగుతుందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద అనుమానాస్పద వాహనాలు వ్యక్తులపై నిఘా ఉంచి అక్రమ వ్యాపారాలు అక్రమ రవాణా, దొంగతనాలు జరగకుండా నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ ఐ ఎస్ ఎం నవీద్, పోలీసు సిబంది ఉన్నారు.

# తాగిన మైకంలో ఇద్దరు యువకులపై విచక్షణారహిత దాడి నిందితులపై కేసు నమోదు




మందమర్రి నివాస్ న్యూస్ అక్టోబర్3

గురువారం 02.10.2025న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో మందమర్రి పట్టణంలోని పాల చెట్టు ఏరియాలో జరిగిన సంఘటనలో ఇద్దరు యువకులపై కొంత మంది యువకులు విచక్షణారహితంగా దాడి చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు.

ఘటన వివరాలు:

పాల చెట్టు ఏరియాలో ఉన్న పచ్చిక రవితేజ మరియు బండ రాకేష్ అనే యువకులపై, మందమర్రి విద్యానగర్కు చెందిన కొందరు యువకులు ఆటోలో వచ్చి, ఆటో యు టర్న్ చేసుకునే సందర్భం లో అదే సమయం లో బైక్ మీద ఆ రోడ్డు వెంబడి ఇద్దరు యువకులు ఆటోకు అడ్డు రాగా చిన్న పాటి విషయానికి అక్కడ ఘర్షణకు దిగారు. తాగిన మైకంలో ఉన్న యువకులందరూ కలిసి బాధితులపై చేతులతో, కర్రలతో మరియు రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో పచ్చిక రవితేజ తలకు గాయాలయ్యాయి.

బాధితుడు పచ్చిక రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటోలో వచ్చి దాడి చేసిన యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

నిందితుల వివరాలు:

1) జిల్లపల్లి ఆకాష్ ఏ బన్నీ r/o విద్యానగర్, మందమర్రి.
2) కోట మహేష్ r/o విద్యానగర్, మందమర్రి.
3) రెండ్ల శ్రీకాంత్ r/o విద్యానగర్, మందమర్రి.
4)దానబోయిన నవీన్ కుమార్ r/o విద్యానగర్, మందమర్రి.
5)పులి సతీష్
6)జిల్లపల్లి ఆకాష్ స్నేహితుడు (పేరు తెలియని వ్యక్తి)

ప్రస్తుతం ప్రధాన నిందితుడు జిల్లపల్లి ఆకాష్ మరియు అతని స్నేహితుడు పరారీలో ఉన్నారు. మిగిలిన నిందితులు పోలీసుల అదుపులోకి తీసుకోవడం జరిగింది మరియు పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,నేర ప్రవృత్తిని విడనాడకుండా, కొనసాగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించి అవసరమైతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ కూడా నమోదు చేయవడానికి వెనకాడబోమని ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి హెచ్చరించారు.

# తిరుపతిని పేల్చేస్తామంటూ ఈమెయిల్ ఆందోళన వద్దన్న ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుపతి నగరానికి బాంబు బెదిరింపుతో కలకలం**
**ఈమెయిల్ ద్వారా నగరంలో బాంబులు పెట్టినట్టు హెచ్చరిక**
**వెంటనే అప్రమత్తమైన జిల్లా పోలీసు యంత్రాంగం**
**తిరుమల, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు**
**ప్రజలు భయపడొద్దని, వదంతులు నమ్మొద్దని ఎస్పీ సుబ్బరాయుడు భరోసా**
**ఈమెయిల్ బెదిరింపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు**

తిరుమల తిరుపతి నివాస్ న్యూస్ అక్టోబర్3

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. నగరాన్ని బాంబులతో పేల్చివేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్పందిస్తూ, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని భరోసా ఇచ్చారు. ఈమెయిల్ బెదిరింపు విషయం తెలియగానే జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్టు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. కేవలం తిరుపతిలోనే కాకుండా, తిరుమల మరియు శ్రీకాళహస్తి వంటి ఇతర ప్రధాన పుణ్యక్షేత్రాల్లోనూ బాంబ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పలు రాష్ట్రాల్లో ఇలాంటి బెదిరింపులు వస్తున్నాయి. అదే తరహాలో తిరుపతి జిల్లాకు కూడా బెదిరింపు వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకావద్దు. అనవసరమైన అపోహలను, ఊహాగానాలను నమ్మవద్దు," అని స్పష్టం చేశారు. పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని, పరిస్థితి పూర్తిగాఅదుపులో ఉందనిఆయన వివరించారు. నేడు చెన్నైలోని




సీఎం స్టాలిన్, నటి త్రిష నివాసాలకు కూడా బాంబు బెదిరింపులు రావడం తెలిసిందే.

# కర్నూలుదేవరగట్టు బన్నీ ఉత్సవంలో తీవ్ర విషాదం.



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3

కర్రల సమరంలో ఇద్దరు బలి, 78 మందికి పైగా గాయాలు. మృతులు అరికెరికి చెందిన తిమ్మప్ప, కర్ణాటకకు చెందిన బసవరాజు. గాయపడ్డ వారిలో ఐదుగురు పరిస్థితి విషమం.. బాధితులకు ఆలూరు, ఆదోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స. మాళమల్లేశ్వర స్వామి దక్కించుకునేందుకు పోటీ.. బన్నీ ఉత్సవానికి తరలి వచ్చిన రెండు లక్షల మంది. కర్రలతో కొట్టుకొనే క్రమంలో తీవ్ర గాయాలపాలై మరణాలు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3

వచ్చే ఎన్నికల్లో తెలంగాణకి వెళ్లి మరీ రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతాను. రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ, మోడీ కాదు కదా ఎవరూ కాపడలేరు. బీజేపీ, టీడీపీ ఇలా అన్ని పార్టీలు తిరిగి అతి కష్టం మీద ఒకసారి ముఖ్యమంత్రి అయ్యాడు, మళ్లీ ఇంకోసారి గెలవడు. బీహార్ ప్రజల డి.ఎన్.ఎ తెలంగాణ ప్రజల డి.ఎన్.ఏ, కంటే తక్కువ అయినప్పుడు, ఢిల్లీకి వచ్చి సహాయం చేయమని నన్ను మూడు సార్లు ఎందుకు అడిగాడు? వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ, మోడీ ఎవరూ రేవంత్ రెడ్డిని కాపాడలేరు జనసూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్

# భూమి లీజు పేరుతో భూ ఆక్రమణ ఎస్ పి కి ఫిర్యాదు



గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్3

గుంటూరు రూరల్ మండలం అంకిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి దంపతులు తమ భూమిని లీజు పేరుతో కొందరు ఆక్రమించుకున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేసిన సమాచారం నా దృష్టికి వచ్చింది. తమ కుమారుడి దగ్గర 25 సెంట్లు లీజుకి తీసుకొని మొత్తం భూమి ఆక్రమించుకున్నారని అమ్మిరెడ్డి దంపతులు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ చేసి, వాస్తవాలు తెలుసుకొని వృద్ధులకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నాను. సొంత బంధువైన వైసీపీ ఎమ్మెల్సీ అప్పి రెడ్డి వృద్ధ దంపతుల పట్ల వ్యవహరించిన తీరు అమానవీయం. ఈ భూకబ్జా వెనుక ఎంత పెద్దవారు ఉన్నా వదిలే ప్రసక్తి లేదు.

# చట్టబద్ధమైనంత మాత్రానే ప్రతిదీ న్యాయబద్ధం కాదు

న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి కేవలం చట్టబద్ధం చేసినంత మాత్రానే ప్రతిదీ న్యాయబద్ధమైనది కాబోదని, ఇతరాత్ర విషయాలను కూడా క్షుణ్ణంగా పరిగణనలోకి తీసుకోవాల్సివుంటుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ శనివారం వ్యాఖ్యానించారు. స్వతంత్ర భారతంలో దేశద్రోహ చట్టాలు, అమెరికాలో బానిస చట్టం, వలస భారతంలో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్‌ల మధ్య పోలికలను చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశద్రోహం లాంటి చట్టాలను సాధారణంగా ప్రతిఘటనను అణిచేసేందుకు ప్రయోగిస్తుంటారని ఆయన విశ్లేషించారు. 'ఒకటి చట్టబద్ధం చేసినంత మాత్రాన అది న్యాయమైనదని అర్థం కాదు. దీన్ని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. చేదైన ఈ వాస్తవం గురించి చరిత్ర మనకు అనేక ఉదాహరణలు ఇస్తుంది. ఉదాహరణకు బానిసత్వమనేది..ఒకప్పుడు అమెరికా సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో చట్టబద్ధమైనది.

## దసరా సంబరాల్లో విషాదం డీజే ట్రాలీ కిందపడి బాలుడు మృతి



మహబూబాబాద్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 3

గూడూరు మండలం కొల్లాపురం గ్రామంలో దసరా పండగ రోజు డీజే ట్రాలీ కిందపడి నాలుగేళ్ల బాలుడు జశ్వంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. దసరా వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన డీజే వద్ద డాన్స్ చేస్తున్నప్పుడు ఈ విషాదం చోటుచేసుకుంది. గ్రామస్తులు గమనించి తల్లిదండ్రులకు తెలియజేయడంతో, బాలుడిని మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. గూడూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హైవేలపై క్యూఆర్ కోడ్ బోర్డులు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3

జాతీయ రహదారులపై ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు (ఎన్ హెచ్ ఎ ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై హైవేల వెంట క్యూఆర్ కోడ్లతో కూడిన సమాచార బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ క్యూఆర్ కోడ్ను స్మార్ట్ఫోన్తో స్కాన్ చేయడం ద్వారా ప్రయాణికులు హైవే పెట్రోలింగ్, టోల్ మేనేజర్, ప్రాజెక్ట్మేనేజర్ వంటి అధికారుల ఫోన్ నంబర్లు, ఆసుపత్రులు, టాయిలెట్లు, పోలీస్ స్టేషన్లు, రెస్టారెంట్లు, పెట్రోల్ పంపుల వివరాలు సులభంగా పొందవచ్చని తెలిపింది

## ఫుల్ కిక్కే కిక్కు.. రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 3 దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ ఒకటో తేదీన రూ.86 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. అయితే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు




మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది..

## జాగ్రత్త ఉగ్రవాదాన్ని ఆపకపోతే ప్రపంచ పటం నుంచి తుడిచేస్తాం

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 3 అనూప్‌గఢ్: ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు.

'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం




ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు.

బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..

## నిందితుల్ని అరెస్ట్ చేయండి సార్.. పోలీసుల కాళ్లు పట్టుకున్న సర్పంచ్





చిత్తూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 3

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులు నిప్పు పెట్టిన వారిని పట్టుకుని శిక్షించాలని కోరుతూ సర్పంచ్ గోవిందయ్య ఆధ్వర్యంలో స్థానిక దళిత నాయకులు, రోడ్డుపై బైఠాయించి ఆందోళన అక్కడికి వచ్చిన నగరి డీఎస్పీ కాళ్లు పట్టుకుని మరీ న్యాయం చేయాలంటూ వేడుకున్న సర్పంచ్

## భారీ వర్షాలకు రైతుల పంట నష్టంపై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి ఆరా!

### సుప్రీంకోర్ట్ మాజీ న్యామూర్తి ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని కలసిన మెదక్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి

మెదక్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 3

మెదక్ ఉమ్మడి జిల్లా లో బారీ వర్షాలకు రైతులు సాగుచేసిన పంట ల నష్టంపై సుప్రీంకోర్ట్ మాజీ న్యామూర్తి ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి, సుదర్శన్ రెడ్డి ఆరా తీశారు. మెదక్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు,ఉమ్మడి జిల్లా న్యాయవాదుల జేఏసీ మాజీ అధ్యక్షులు వి,ప్రతాప్ రెడ్డి,రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి నీ కలసి మాట్లాడారు. . ఈసందర్భంగా తనను కలసిన మెదక్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి.ప్రతాప్రెడ్డి .మెదక్ తో జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మెదక్ డిగ్రీ కళాశాలలో గతం లో ఏర్పాటు చేసిన వర్క్ షాప్,మెదక్ జిల్లా కు అదనపు జిల్లా జడ్జి కోర్టు మంజూరులో ముఖ్య పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.సుదర్శన్ రెడ్డి న్యాయవాదులకు నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమ వివరాలను,మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గతంలో నిర్వహించిన సెమినార్ వివరాలను సుదర్శన్ రెడ్డి గుర్తు చేసినట్లు ప్రతాప్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు, స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణ, తదితరాంశాలపై చర్చించినట్లు ప్రతాపరెడ్డి తెలిపారు. ముఖ్యంగా పంట నష్టపోయిన రైతులకు సంబంధించి దెబ్బతిన్న వరి,మొక్కజొన్న,అంతర్ వాణిజ్య పంటలకు సంబంధించి చర్చించినట్లు ప్రతాపరెడ్డి స్వేచ్ఛకీ వివరించారు. ఏడుపాయల దుర్గామాత ఆలయం జలదిగ్బంధం పై ఆరాతీశారు.గతం లో వర్షాలు కురిసిన ఇంత నష్టం ఎప్పుడు జరగలేదని న్యాయవాది ప్రతాప్ రెడ్డి,జస్టిస్ సుదర్శన్



రెడ్డి కి వివరించారు. పరస్పర శుభాకాంక్షలు దసరా పండుగ సందర్భంగా తనను కలసిన న్యాయవాదులు,సుదర్శన్ రెడ్డి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పండగ పూట రైతులకు మరో శుభవార్త



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్3

స్థిరమైన వ్యవసాయం వైపు దిశగా మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వ రసాయన, ఎరువుల మంత్రిత్వ శాఖ ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ ( ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ) భారతీయ రైతులకు తీపి కబురు చెప్పింది.బి పంట దిగుబడిని పెంచడంతో పాటు మొక్కల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా తదుపరి తరం బయో-స్టిమ్యులెంట్ 'ధర్అమృత్' ను ప్రారంభించింది. గుజరాత్?లోని గాంధీ నగర్ లో ఈవాళ జరిగిన కార్యకర్యమంలో ఈ ప్రొడక్ట్ ను ఇఫ్కో లాంచ్ చేసింది. గుజరాత్ వ్యవసాయ మంత్రి రాఘవ్ భాయ్ పటేల్, ఎంపీ పురుషోత్తం రూపాలా, ఇఫ్కో ఛైర్మన్ దిలీప్ సంఘాని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంట దిగుబడి గణనీయంగా పెరగడం, మొక్కల ఆరోగ్యం మెరుగుపడటంలో ఈ ఉత్పత్తి కీలకపాత్ర పోషించనుంది. అమినో ఆమ్లాలు, అల్జినిక్ ఆమ్లం, కార్బన్, ముఖ్యమైన ట్రేస్ మినరల్స్‌తో అధునాతన కొలాయిడల్ ప్రాసెసింగ్ టెక్నాలజీ ఉపయోగించి ఈ ధర్ అమృత్ ను అభివృద్ధి చేశారు. మొక్కల జీవక్రియను నియంత్రించి కణ నిర్మాణాలను బలపరచనుంది. దీని వినియోగించడం ద్వారా పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుందని ఇఫ్కో తెలిపింది. కాగా ఇఫ్కో ఇప్పటికే ద్రవ రూపంలో నానో యూరియాను అందుబాటులోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.

## సరిత్వే పాకిస్థాన్ ఎప్పటినుంచో కన్నేసింది!



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3

గుజరాత్ రాష్ట్రంలో సర్క్ రేఖ 96 కి.మీ. పొడవు, 1-3 కి.మీ. వెడల్పుతో వివాదాస్పద సరిహద్దు రేఖగా ఉంది. ఇక్కడ చమురు నిల్వలు ఉండే అవకాశాలు ఉండటంతో దీనికి ప్రాధాన్యం పెరిగింది. అంతేకాదు.. సముద్ర సరిహద్దుల నిర్ధరణ, ఎక్స్ క్లూజివ్ ఎకనామిక్ జోన్పై దీని ప్రభావం పడుతుంది. పాకిస్థాన్ అతిపెద్ద పోర్టు నగరమైన కరాచీ ప్రాంతం సర్రెక్కు నైరుతి దిశలో ఉంటుంది. ఈ ప్రాంతంపై పట్టు సాధిస్తే కరాచీకి భద్రత లభిస్తుందని పాక్ భావిస్తోందిదిది

## ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల

అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్3

అమరావతి ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు జరుగుతాయని తెలిపింది. ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని.. పరిస్థితిని బట్టి ఇందులో మార్పు చేసే అవకాశం ఉంటుందని పేర్కొంది.



## విజయ్కు నాయకత్వ లక్షణాలు లేవు : మద్రాస్ హైకోర్టు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్3

తమిళనాడులోని కరూర్లో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనలో 41మంది ప్రాణాలు కోల్పోవడంపై మద్రాస్ హైకోర్టు సిట్ విచారణకు ఆదేశించింది. ఈ కేసు విచారణ సందర్భంగా టీవీకే పార్టీ తీరుపై జడ్జి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తొక్కిసలాట జరిగిన వెంటనే టీవీకే నేతలంతా పారిపోయారు. కరూర్లో ఏం జరిగిందో ప్రపంచమంతా చూసింది. ఇంత జరిగిన తర్వాత కూడా మేం కళ్లుమూసుకోలేం. నాయకత్వ లక్షణాలు విజయ్కు లేవు" అని అన్నారు

# టిసిఎస్ లేఆఫ్లువారికి 2 ఏళ్ల జీతం!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

ప్రఖ్యాత ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టి సి ఎస్) లేఆఫ్ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటి వారికి గరిష్ఠంగా 2ఏళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది

# ఐదేళ్లలోపు చిన్నారులకు బాల ఆధార్ దరఖాస్తు చేయడం ఎలా?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

దేశంలో ప్రతి పౌరుడికీ ఆధార్ గుర్తింపు తప్పనిసరి. ఇది వ్యక్తిగత గుర్తింపు, చిరునామా రుజువుగా ఉపయోగపడుతుంది. అయితే, ఐదేళ్లలోపు పిల్లల కోసం బాల ఆధార్ అందుబాటులో ఉంటుంది. బాల ఆధార్కు కావాల్సిన డాక్యుమెంట్లు ఇవే చిన్నారి బర్త్ సర్టిఫికేట్ లేదా ఆస్పత్రి డిశ్చార్జ్ సమరీ డాక్యుమెంట్ తల్లిదండ్రుల్లో ఒకరి ఆధార్ కార్డ్ (చిన్నారి ఆధార్కు లింక్ చేస్తారు) చిరునామా వివరాలు


# కౌటల సిఐ సంతోష్ కుమార్ కి అంబేద్కర్ మెమెంటోతో బహుకరించిన సూరన్న




**కౌటాల మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

సామాన్య పౌరులకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం ఏర్పడాలి, నిజాయితీ పరులకు న్యాయం జరగాలి, ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్ కు వచ్చే వాతావరణం ఏర్పాటు చేయాలని, కబ్జాకోరులకు అండగా ఉండకూడదు అనే విషయాలపై సిఐ సంతోష్ కుమార్ తో చర్చించారు. ఏ వ్యవస్థ ముందుకు నడవలన్న భారత రాజ్యాంగమే ప్రామాణికం. రాజ్యాంగం రచించడానికి కృషి చేసిన బాబాసాహెబ్ ని ప్రతి భారతీయ పౌరుడు అనుసరించాల్సిందే అన్నారు. కాబట్టి అందరిలాగ శాలువాతో సన్మానించకుండా అంబేద్కర్ మెమంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సూరన్నతో పాటు సామాజిక ఉద్యమకారులు వంశీజాడే పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులు కృష్ణమ్మ కరుణ మనకు ఉంది.




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్3**

అమరావతి నిర్మాణాన్ని ట్రాక్ లో పెట్టాం... మూడేళ్లలో ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వాళ్లు మళ్లీ ఇక్కడే స్థిరపడడానికి వెనక్కి వస్తారు.

# కట్టుకున్న భార్యను భర్తే కడతేర్చిన ఘటన సత్యారంలో జరిగింది.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మక్తల్ మండలం సత్యారం గ్రామానికి చెందిన వినోద, బాలకృష్ణారెడ్డిలు భార్య, భర్తలు. వీరిద్దరికీ 6 నెలల నుంచి తరుచూ గొడవలు జరుగుతున్నాయి. 12 సంవత్సరాల కిందట వీరికి పెళ్లి జరిగింది. భర్త వేధింపులు ఎక్కువ అయ్యాయని.. కొద్ది రోజులు హైదరాబాద్ లో ఉండాలని కుటుంబ పెద్ద చెప్పాడు. అయినప్పటికీ హైదరాబాద్ లో కూడా ఉన్నప్పటికీ.. అక్కడ కూడా వీరి మధ్య గొడవలు మాత్రం ఆగలేదు. అయితే వినోద తండ్రి పుట్టింటికి తీసుకొచ్చి అక్కడే కూలీ పనులు చేసుకుంటూ ఉన్నారు. తన కుమారుడిని మక్తల్ లోని ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తుంది. అడపా దడపా పుట్టింటి దగ్గర ఉన్న భార్య వద్దకు కృష్ణారెడ్డి వచ్చి వెళ్లేవాడు. ఇదే క్రమంలో దసరా పండుగకు కూడా భార్యత వద్దకు వచ్చిన కృష్ణారెడ్డి పొలం దగ్గరికి పండుగ దావత్ చేసుకోవడానికి కుటుంబ సభ్యులతో బైకులపై వెళ్లాడు. ఇక ఆ దావత్ ముగిసిన తరువాత కుటుంబ సభ్యులతో మేము వస్తాం.. మీరు వెళ్లండి అని కృష్ణారెడ్డి చెప్పడంతో కుటుంబ సభ్యులందరూ పొలం వద్ద నుంచి ఇంటికి వచ్చారు. వారంతా వెళ్లిపోగానే భార్య, భర్తల మధ్య మాట మాట పెరిగిగొడవ జరిగింది. దీంతో గొడవలో తన వెంట తెచ్చుకున్న పదునైన ఆయుధంతో భార్య వినోద గొంతు కోశాడు బాల కృష్ణారెడ్డి. దీంతో తమ కూతురు, అల్లుడు ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చి పొలం వద్దకు వెళ్లాడు మామ. అక్కడికి వెళ్లగానే రక్తపు మడుగులో ఉన్న వినోదను చూసి చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతిచెందిందని డాక్టర్లు ధృవీకరించారు. వినోద తండ్రి ఫిర్యాదు మేరకు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సై భాగ్యలక్ష్మి కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు బాలకృష్ణారెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. గతంలో బాలకృష్ణారెడ్డి ఓ కేసులో చంచల్ గూడ జైలులోల కూడా ఉండి వచ్చినట్టు సమాచారం.

# పాల్వంచ వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా దేశ నాయకుల జన్మదిన వేడుకలు




నివాస్ న్యూస్ ప్రతినిధి 02 అక్టోబర్ 25 పాల్వంచ: భారతదేశానికి గర్వకారణమైన ఇద్దరి మహనీయులు వేరువేరు సంవత్సరాల లో ఒకే తారీఖున జన్మించటం అనేది చాలా అరుదైన విషయం. వీరిలో ఒకరు మోహనదాస్ కరంచంద్ గాంధీ వీరు 1869 పోరు బందర్ లో జన్మించారు,వీరికి జాతి పిత అనే బిరుదు కూడా ఉంది, వీరి నినాదం అహింస నినాదం.ఇంకొకరు లాల్ బహుదూర్ శ్రీ వాస్తవ. వీరు డిగ్రీ పూర్తి చేసినప్పుడు వీరికి డిగ్రీలో ఇచ్చిన బిరుదు శాస్త్రి. శాస్త్రి అనే బిరుదు వచ్చిన తర్వాత లాల్ బహుదూర్ శ్రీ వాస్తవ తన పేరులోని శ్రీవాస్తవ ని తొలగించి శాస్త్రి ని కలుపుకోవడం జరిగింది. భారతదేశానికి రెండో ప్రధానమంత్రి గా చేశారు.వీరి నినాదం జై జవాన్ జై కిసాన్, 1965లో పాకిస్తాన్ యుద్ధంలో దేశాన్ని ధైర్యంగా ముందుకు నడిపించిన వారు లాల్ బహుదూర్ శాస్త్రి అని ఈ ఇద్దరు మహనీయుల పుట్టినరోజు సందర్భంగా వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ వారి ఆధ్వర్యంలో వారికి పూల మాలాంకృతం చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఇలాంటి పుణ్యమూర్తులు మహనీయులు మనదేశంలో జన్మించి మనకి నాయకత్వం వహించటం మన అదృష్టం, మనము వారి అడుగుజాడల్లో నడవాలి, అందర్నీ నడిపించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, డోగిపర్తి నగేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కొప్పరపు వీరబాబు,వాసవి క్లబ్ నాయకులు దేవి ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు సంక సర్వేష్, వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు సంక రమ, వాసవి క్లబ్ సెక్రటరీ దార శంకర్, వనిత వాసవి క్లబ్ ట్రెజరర్ దొంతు మౌనిక, గుబ్బ దుర్గా, వంకదార ఇందిరా, బచ్చు నాగేంద్ర, సునీల్ అగర్వాల్ కంచన్, నరసింహారావు, గుబ్బ చంద్రశేఖర్, రామలింగేశ్వరరావు ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

# బ్లూ ఓషన్ బయోటెక్ వద్ద గ్రామస్తుల ధర్నా

పెద్దాపురం జి.రాగంపేటలోని బ్లూ ఓషన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద రాగంపేట ప్రజలు ధర్నా చేపట్టారు. బ్లూ ఓషన్ బయోటెక్ పరిశ్రమలో పని చేస్తున్న లొల్ల దుర్గమ్మ గత నెల 7న విధుల్లో ఉండగా ప్రమాదానికి గురైంది. నిర్లక్ష్య వైఖరితో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ కారణంగా జరిగిన ప్రమాదంలో దుర్గమ్మ రెండు కాళ్లూ ప్రమాదానికి గురయ్యాయి. దీంతో ఫ్యాక్టరీ యాజమాన్యం ఆసుపత్రికి తీసుకెళ్లి ఆమెను చేర్పించి ఆపై కనీసం పట్టించుకోకపోవడం మానేశారని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె కష్టపడితేనే గాని కుటుంబం నెట్టుకెళ్లే పరిస్థితి లేదని, ఈ పరిస్థితిలో తను ఎటువంటి పని చేయలేని పరిస్థితిలో దినస్థితిలో ఉండటంతో గ్రామస్తులు పలువురు స్వచందంగా తరలివచ్చి భాధితురాలికి మద్దతుగా ధర్నా నిర్వహించారు. భాధితురాలి కుటుంబానికి న్యాయం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.

# ముప్పనపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి

**హాజరై విజేతలకు బహుమతులు అందజేసినా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య ఆటల్లో గెలుపు ఓటములు సహజం ఎవరు కూడా బాధపడవద్దు కుంజా సూర్య**





కన్నాయి గూడెం ఉప్పనపల్లి నివాస్ న్యూస్ అక్టోబర్ 3

శుక్రవారం అనగా ఈరోజునా మంత్రి, సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో గత మూడు రోజుల నుండి నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో భాగంగా ఈరోజు ఫైనల్స్ ఉండగా విజేతలకు బహుమతుల పంపిణికి వచ్చిన కుంజా సూర్య

లమొదటి బహుమతి పూసురు

20000/వెలతో పాటు శిల్డ్ ని కుంజా

సూర్య అన్నగారు ఇచ్చారు

రెండవ బహుమతి సర్వాయి

10000/వెలతో పాటు శిల్డ్ కుంజా సూర్య అన్న ఇచ్చారు

మూడవ బహుమతి నిమ్మగూడెం 7000/వెలతో పాటు శిల్డ్ కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ ఇచ్చారు

స్పెషల్ బహుమతి కిందాత నాలుగవ బహుమతి ముప్పనపల్లి కి 4000/వేల రూపాయలు కుంజా సూర్య అన్నగారు ఇచ్చారు

వీటితో పాటు ముప్పనపల్లి మేనేజ్మెంట్ టీంకు దాతలుగా డ్రస్ కోడ్ ను

కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఇంచార్జి జాడి రాంబాబు

మాజీ సర్పంచ్ చిదరీ మౌనిక సుమన్ గారు పంపిణీ చేసారు

విజేతలకు మూడు బహుమతుల శిల్డ్ ని జే ఏ సి అధ్యక్షులు ముదురుకొల్లా బిక్షపతి ఇచ్చారు

ఈ టోర్నమెంట్ కు చాలా మంది దాతలు ముందుకు వచ్చి వారికీ తోచినంత సహాయం చేసారని అంబేద్కర్ యువజన కమిటీ తరుపున శాలువతతో సన్మానం చేసి పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసారు

సూర్య అన్న మాట్లాడుతూ ముందుగా గెలిచినా జట్లకు కృతజ్ఞతలు తెలియజేసి ఆటలో గెలుపు ఓటములు సహజం ఎవరు కూడా బాధపడవద్దు యువతరం కదలి రావాలి ఆటలతో పాటు విద్య, చక్కగా చదుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని ముఖ్యంగా యువత ఈ కాలంలో డ్రగ్స్, మద్యం, సెల్ ఫోన్స్, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు అవుతున్నారు దానికి దూరంగా ఉండి గొప్పగొప్ప చదువులు చదువుకొని ఆటల్లో పాటల్లో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లి మీ తల్లిదండ్రులకి పేరు తీసుకురావాలి కన్నాయిగూడెం మండలం వెనక పడ్డ ప్రాంతం కాబట్టి మీకు ఎలాంటి అవసరం ఉన్న మీకు కావాల్సిన ఆట వస్తువులు కానీ ఇతర యువకుల అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా మరి ఎన్నో టోర్నమెంట్ ఆటలు, ప్లే గ్రౌండ్స్ కి సంబదించి ఏమైనా సమస్యలు ఉన్నా పార్టీలు అని కాకుండా నాకు తెలియజేయండి నా ద్వారా కాకపోయినా అమ్మగారితో మాట్లాడి అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్న మీకు సూర్య అన్నగారు ఉన్నారని మారవవద్దు మీకోసం మీ కన్నాయిగూడెం మండలం కోసం అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్న అని మాట్లాడారు ఈ కార్యక్రమం లో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా నాయకులు, వివిధ హెూదాల నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రతినిధులు, అన్ని సంఘాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పీఎం కిసాన్ రైతులకు బిగ్ అలర్ట్ 21వ విడత విడుదల తేదీ ఇదిగో ఈ రైతులకు మాత్రం రూ 2వేలు పడవు ఎందుకంటే

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 3**

పీఎం కిసాన్ రైతులకు బిగ్ అప్డేట్.. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 21వ విడత అతి త్వరలో విడుదల కానుంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా లబ్ధిదారు రైతులు 21వ విడత కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.బి

లక్షలాది మంది రైతులకు ఇంకా 21వ విడత అందలేదు. కొన్ని రాష్ట్రాల్లోని రైతులు ముందుగానే 21వ విడత వాయిదాను అందుకున్నారు. వరదలతో ప్రభావితమైన రైతులు రూ. 2వేలు వాయిదా అందుకున్నారు.

ఇప్పటివరకు, ఉత్తరాఖండ్, హిమాచల్, పంజాబ్ 3 రాష్ట్రాలలోని 2.7 మిలియన్ల మంది (PMKSNY Scheme) రైతుల అకౌంట్లలో రూ. 2వేలు పడ్డాయి. గత నెలలో వరదలు ఈ రాష్ట్రాలను తీవ్రంగా దెబ్బతీశాయి. దాంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది.

వరద బాధిత రైతులకు సాయం చేసేందుకు ముందుగానే పీఎం కిసాన్ డబ్బులను విడుదల చేయాలని నిర్ణయించింది. ఇప్పుడు మిగిలిన కోట్లాది మంది రైతులు తమ వాయిదా కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు మిగిలిన రైతులందరూ రూ. 2వేలు ఎప్పుడు పడతాయా? అని ఎదురుచూస్తున్నారు

మిగిలిన రైతులకు రూ. 2వేలు పడేది ఎప్పుడంటే?

ప్రధానమంత్రి కిసాన్ పథకం 21వ విడతను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయితే, దీపావళికి ముందు రైతుల ఖాతాలకు డబ్బు బదిలీ చేసే అవకాశం ఉందని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన యొక్క 21వ విడత అక్టోబర్ 17 నాటికి విడుదల కావచ్చు. అయితే, కొంతమంది రైతులకు ఈ వాయిదా డబ్బులు అందకపోవచ్చు. దానికి అనేక కారణాలు ఉండవచ్చు.బి

ఈ పథకం కోసం ఇంకా ఇ-కేవైసీ పూర్తి చేయని రైతులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చు. ఎందుకంటే.. పీఎం కిసాన్ డబ్బులు పడాలంటే ఇ-కేవైసీ చాలా కీలకం. మీరు బ్యాంకుకు వెళ్లాల్సిన పనిలేకుండా ఆన్లైన్లోనే ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.

మీ బ్యాంక్ ఖాతాను ఆధార్తో లింక్ చేయడం కూడా చాలా ముఖ్యం. లేదంటే మీ డబ్బు నిలిచిపోయే అవకాశం ఉంది. మీ బ్యాంకుకు వెళ్లి ఈ కేవైసీ పనిని పూర్తి చేయవచ్చు. ఇ-కేవైసీ కోసం మీ ఆధార్ కార్డు, ఫోటోకాపీ, విద్యుత్ బిల్లు, వాటర్ బిల్లు, టెలిఫోన్ బిల్లు మొదలైన అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్లు, బ్యాంక్ పాస్బుక్ ఫోటోకాపీ మొదలైనవి అవసరం. మీరు ఈ పీఎం కిసాన్ పథకానికి దరఖాస్తు చేస్తున్నప్పుడు లేదా కేవైసీ సమయంలో తప్పుడు డాక్యుమెంట్లను సమర్పిస్తే కూడా అందాల్సిన వాయిదాలు నిలిచిపోవచ్చు

ఈ రైతులకు 21వ విడత పొందలేరు

మీరు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన తదుపరి విడత నుంచి ప్రయోజనం పొందాలనుకుంటే.. కొన్ని ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోవాలి. ఇందుకోసం రైతులు ముందుగా వారి ఇ-కేవైసీని పూర్తి చేయాలి. ఏ కారణం




చేతనైనా కేవైసీ పూర్తి కాకపోతే ఆయా రైతులకు వాయిదా అందదు. అదనంగా, ల్యాండ్ వెరిఫికేషన్ పూర్తి చేయడంలో వైఫల్యం కారణంగా రైతుల వాయిదా చెల్లింపులు ఆలస్యం కావచ్చు.

ఈ పనిని పూర్తి చేయడం చాలా ముఖ్యం. ఈ విడత అందని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీని ఇబ్బంది లేకుండా సులభంగా పూర్తి చేయవచ్చు. రైతులు పబ్లిక్ కన్వీనియన్స్ సెంటర్ను సందర్శించడం ద్వారా ఈ రెండు పనులను సులభంగా పూర్తి చేయవచ్చు. మొత్తం ప్రక్రియ ఆన్లైన్లోనే ఉంటుంది. రైతులు తమ ఖాతాలకు వాయిదా క్రెడిట్ అయిందో లేదో కూడా సులభంగా చెక్ చేయవచ్చు.బి

పీఎం కిసాన్ లబ్ధిదారుని స్టేటస్ చెక్ చేయండి

పీఎం కిసాన్ అధికారిక (pmkisan.gov.in) వెబ్సైట్ను ఓపెన్ చేయండి.బి Beneficiary Status'పై క్లిక్ చేయండి. ఆధార్, అకౌంట్ లేదా మొబైల్ నంబర్ను ఎంటర్ చేయండి.

బటన్ ట్యాప్ చేయండి.

స్క్రీన్పై మీ వాయిదా స్టేటస్ చెక్ చేయండి.

రైతులు వాయిదాల ఎలా చెక్ చేయాలంటే?

పీఎం కిసాన్ యోజన కింద వాయిదాను చెక్ చేసేందుకు అధికారిక వెబ్సైట్ను విజిట్ చేయాలి.

మీరు హెూమ్ పేజీలోని 'రైతు సెక్షన్లో మీ స్టేటస్ చెక్ చేయాలి.

మీరు ఇక్కడి ఆప్షన్ దగ్గర క్లిక్ చేయవచ్చు.

ఆ తర్వాత ఆధార్ నంబర్ ద్వారా సెర్చ్ చేయాలి.

ఆపై ఆప్షన్ను ఎంచుకుని మీ ఆధార్ నంబర్ను ఎంటర్ చేయండి.

మీరు మొబైల్ ఓటిపి స్వీకరించి ధృవీకరించాలి.

మీ రిజిస్ట్రేషన్ నంబర్ను ఎంటర్ చేయడం ద్వారా మీ పేమెంట్ స్టేటస్ చెక్ చేయవచ్చు.